# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 01 నవంబరు, 2025 | పేజీలు : 08


ఘనంగా ఏఐటీయుసి జెండా ఆవిష్కరణ



7 లో

# కెడిక తారవ్వ వద్ద డబ్బులు జమ



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** మంగళవారం మోంథా తుఫాన్ ప్రభావం తోహుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు అమ్మకానికి తెచ్చని పోతారం గ్రామానికి చెందిన కెడిక తారవ్వ 5 ఎకరాల వ్యవసాయం పంట 10 ట్రాక్టర్ల వరి ధాన్యం మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంలో పూర్తిగా కొట్టుకు పోగా బుధవారం జిల్లా కలెక్టర్ హైమవతి, తెలంగాణ రవాణ బి సి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ సందర్శించారు . ఈ సందర్భగా మహిళరైతు కెడిక తార వారి కాళ్లపై పడి కన్నీటి పర్యంతమైయంది. మంత్రి వెంటనే స్పందించి మార్కెట్‌లో ఉన్న తడి , పోడి ధాన్యంను వెంటనే కాంట వేసి రైతులను అదుకొవాలని అదేశించారు. అలాగే అకాల వర్షంతో నష్టపోయిన పంటలను అంచన వేసి వివరాలను అన్ని శాఖ ల సమన్వయంతో పూర్తి వివరాలను నమోదు చేయాలని అదేశించారు. అలాగే కెడిక తారవ్వకు చెందిన కొట్టుకు పాయిన 267 బస్తాలు , 106 క్వింటాళ్ల 80 కిలోల ధాన్యంతో సహ మొత్తం లెక్కపెట్టి 2 లక్షల 55వేల 145 రూపాయలను అమె ఖాతలో జమచేశారు.





# బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం శివ్వంపేటలో డబ్ల్యూడీసీడబ్ల్యూ( మహిళ అభివృద్ధి శిశు సంక్షేమశాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ రాహుల్‌రాజ్ హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు జరిగితే అంగన్‌వాడీలు, ఆశాలు, పంచాయతీ కార్యదర్శిలే బాధ్యత అని హెచ్చరించారు. అదేవిధంగా పిల్లల చేత పనిచేయించడం నేరమని తెలిపారు. కిషోర బాలికలకు సంబందించిన అన్ని వివరాలు బీఎల్‌ఓల వద్ద ఉండాలన్నారు. డీడబ్ల్యూఓ హేమభార్గవి మాట్లాడుతూ గ్రామాలు, తండాలలో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ మహిపాల్‌రెడ్డి, తహశీల్దార్ కమలాద్రి, డాక్టర్ సాయిసౌమ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సంతోష, వసుమతి, పంచాయతీ కార్యదర్శిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిట్‌లో ఓపెన్ ఎయిర్ యాంఫీథియేటర్



**ప్రజాపక్షం/కాజీపేట :** జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్) వరంగల్ లో అత్యాధునిక ఓపెన్ ఎయిర్ అంఫెథియేటర్ నిర్మాణానికి పునాది రాయిని అక్టోబర్ 27, 2025న సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుధి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ పి. రతీష్ కు మార్, డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్), ఇతర డీన్లు, రిజిస్ట్రార్, విభాగాధిపతులు, ఎస్టేట్ ఆఫీ స్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడి) అధికారులు హాజరయ్యారు. సీపీడబ్ల్యూడి ద్వారా అమలు చేయబోయే ఈ అంపైథియేటర్ ప్రాజెక్ట్ సంస్థ సాంస్కృతిక, మౌలిక వసతుల రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. సుమారు రూ. 24.40 కోట్ల వ్యయంతో 18 నెలల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తికానుంది. 2,500 మంది కూర్చునే సామర్థ్యంతో పాటు రెండు ఆర్ట్ గ్యాలరీలు, ఒక మల్టీ పర్పస్ హాల్ కూడా ఇందులో ఉంటాయి. ఇది సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యా కార్యక్రమాలు, కమ్యూనిటీ సమావేశాలకు అనువైన వేదికగా ఉంటుంది. సృజనాత్మకత, సహకారం, క్యాంపస్ ఉత్సాహాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రూ పొందించబడిన ఈ కొత్త అంపైథియేటర్ విద్యార్థుల పరస్పర మేళవింపు, కళాత్మక వ్యక్తీకరణ, ప్రజా చర్చలకు కేంద్రంగా నిలవనుంది. ఈ పునాది రాయి వేడుకతో నిట్ నిరంతర మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు పడినట్లు అయింది. క్యాంటీన్ (కేఫెటేరియా) జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (నిట్) వరంగల్‌లో కొత్త క్యాంటీన్ నిర్మాణానికి పునాది రాయిని అక్టోబర్ 27 2025న సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుధి ఆవిష్కరించారు. ఈ సందర్భానికి ప్రొఫెసర్ పి. రతీష్ కుమార్, డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్), ఇతర డీన్లు, రిజిస్ట్రార్, విభాగాధిపతులు, ఎస్టేట్ ఆఫీస్, సీపీడబ్ల్యూడి అధికారులు హాజరయ్యారు.సీపీడబ్ల్యూడి ద్వారా రూ. 6.11 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్ట్ 11నెలల్లో పూర్తికానుంది. ఇందులో 350సీట్ల డైనింగ్ హాల్, ఆధునిక వంటగది ఏర్పాటు చేయబడుతుందని, ఇది విద్యార్థులు, సిబ్బందికసందర్శకులకు సౌకర్యవంతమైన, శుభ్రమైన మరియు సమర్థవంతమైన భోజన వాతావరణాన్ని అందిస్తుందని, నిర్మాణం పూర్తైన తర్వాత ఇది క్యాంపస్‌లో చురుకైన పరస్పర మేళవింపుకు, కమ్యూనిటీ కలయికకు ఒక ప్రధాన కేంద్రంగా అవతరిస్తుందని డైరెక్టర్ తెలిపారు

## కార్మిక హక్కులను కాలరాస్తున్న
# కేంద్రం ప్రభుత్వం

ఏఐటీయుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఏ ఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్రం లోని కొమురయ్య భవన్ లో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం రాకముందు కార్మికుల యొక్క హక్కుల కోసం ఆవిర్భవించిన గొప్ప చరిత్ర ఉన్న ఏఐటీయూసీ ఆరోజు జరిగిన స్వాతంత్ర పోరాటంలో కూడా పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమే అని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి హక్కు లేకుండా చేసి యాజమాన్యాలకు తొత్తులుగా చట్టాలు మార్పు చేశారన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం ,కనీస వేతనాలు అమలు కోసం, సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రత కోసం నిరంతర ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉందన్నారు.ఫ్యాక్టరీల చట్టం , ఈఎస్ఐ చట్టం, పీఎఫ్ చట్టం ,ప్రసూతి ప్రయోజనాల చట్టం, బోనస్ చెల్లింపు చట్టం, గ్రాటిటీ చెల్లింపు చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, ఉద్యోగుల పదవి విరమణ పెన్షన్ పథకం, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ,ఉపాధి హామీ చట్టం .వీటితోపాటు అనేక కార్మికుల హక్కుల కోసం చట్టాలను సాధించిన గొప్ప చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి అని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో మోడీ అనుసరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఏఐటీయూసీ ఇచ్చే పోరాట పిలుపులో భాగంగా కార్మికులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మోట పలుకుల రమేష్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఎఐటియుసి నాయకులు కమలాకర్, శ్రావణ్, రాజు, యాదగిరి రాజయ్య, పీక రవి, భూమయ్య తోపాటు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# రూ.రెండు కోట్లతో సమీకృత కార్యాలయ భవనం ప్రారంభం



**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ సమీకృత కార్యాలయ భవనాన్ని పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థల సౌజన్యంతో భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో బాగంగా నీటి పారుదల గ్రామీణ నీటిపారుదల ,పంచాయతీ రాజ్ , ఇంజనీరింగ్ విభాగం అంగన్వాడీ భాగాలకు చెందిన నియోజకవర్గ స్థాయి కార్యాలయాలు అన్నింటిని ఒకే భవనంలో కార్యకలాపాలు నిర్వహించేలా భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వ విభాగాలన్నింటికి శాశ్వత ప్రాతిఫదికన ఆధునిక వసతులతో భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందించిన ఆదిత్రి యాజమాన్యం నాగేశ్వరరావు, సురేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మెన్ ప్రభాకర్, మాజీ జడ్పిటీసీ సుధాకర్‌రెడ్డి , మాజీ చైర్మన్ విజయ్ కుమార్ అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, బండి శంకర్ ,పరమేష్, యాదవ్, అధికారులు భీం సురేష్, శ్రీనివాస్, యాదగిరి రంగారావు, జయరాం, నాయక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డాన్ బాస్కో స్కూల్‌లో షీటీం అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/మెదక్:** మెదక్ డాన్ బాస్కో స్కూల్ లో షీటీం ఫోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం బృందం సభ్యులు ఏఎస్ఐ వెంకటయ్య, కానిస్టేబుల్ విజయ్, ప్రమీల లు మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు, సిబ్బంది ఎలా ప్రవర్తించలో తెలిపారు. చెడుగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కింద శిక్షను అనుభవించాల్సి ఉంటుందని, సోషల్ మీడియా అకౌంట్స్ పట్ల జాగ్రత్తగా వ్యవహారించాలని అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ జాన్ మాట్లాడుతూ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ విద్యార్థులందరితో సత్ప్రవార్తన తో మెలిగి పాఠశాలకు మంచి పేరు తేవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, సిబ్బంది విజయ్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్,క్లీనర్స్ పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓను కలసిన యువకులు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** నూతన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ప్రశాంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం జిల్లా సీనియర్ నాయకులు, విస్లావత్ గోపాల్ శాలువాతో సన్మానించారు. పట్లోళ్ళ కృష్ణ రెడ్డి, అప్పాజిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మర్క రాములు, బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు విస్లావత్ విజయ్, మైనార్టీ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ రియాజ్, టెక్మాల్ మండలం సలోజి పల్లి గ్రామనికి చెందిన స్థానిక ముదిరాజ్ నాయకులు నరేష్, గిరిజన నాయకులు వడ్త్యా రఘుపతి, దేవసోత్ నెహ్రూ ఉన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలో పోలీసుల అధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ నుండి డిగ్రీ కళాశాల వరకు 2 కిలో మీటర్లు పరుగు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై పవన్ కుమార్, రాజబాబు, తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ యువకులు గ్రామస్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** పదవి విరమణ చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘంగా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన లక్కరసు బాలకృష్ణ, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ ఉమ్మడి మెదక్, సిద్దిపేట జిల్లాలో 35 ఏండ్ల సర్వీసు పూర్తి చేసుకొని పదవి విరమణ చేశారు.

పదవి విరమణ చేసిన బాలకృష్ణను సిపి విజయ్‌కుమార్ హెడ్‌కానిస్టేబుల్‌ను అభినందించి సన్మాన పత్రం, మెమోంటోను అందచేసి, ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన అధికారులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవివిరమణ చేసిన సిబ్బంది సేవలను మరువలేమన్నారు. అత్యవసర సమయాల్లో రిటైర్డు పోలీసు అధికారుల సేవలు వినియోగించుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి,బాలకృష్ణ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ ద్రూమ్‌లు నిరుపేదలకు పంపిణీ చేయాలి

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని పాత తాహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను నిరుపేదలకు పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించారని వారి అశ్రద్ధ పాలనతో వాటిని నిరూపయోగంగా ఉంచారన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో వాటిని పేద ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు కనబడుతున్నదని ఆరోపించారు. ప్రజా పాలనలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజాధనాన్ని వృధా చేస్తు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయకుండ కాలయపన చేస్తు రాజకీయం చేస్తున్నారని అన్నారు.



ఏకపక్ష నిర్ణయాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నియంతృత్వ పాలన నడుస్తున్నదని ఎమ్మెల్యే సొంత మండలమైన గణపురం మండలంలో అభివృద్ధి పను ల పేరిట ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నించే వారు లేరని మీ ఇష్టం వచ్చి నట్లు చేస్తున్నారని వారు ఆరోపించారు. మీరు ఈ విధంగానే పాలన చేస్తే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో మీకు తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కుర్రి స్వామినాధన్,ఇంజపేల్లీ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30.30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు అనగా నవంబర్ 1వ తేది నుంచి 30 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రస్తారోకోలు



,నిరసనలు ,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్ సభలు, సమావేశాలు, నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజా ధనానికి నష్టం కల్గించే ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పైచర్యలు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత ప్రధాని ఇందిరాగాంధీ 41 వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహానికి నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కాంగ్రెస్ నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరవనిత ఇందిరాగాంధీ అని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్యాదరి మధు. మార్గ సతీష్, పూజల గోపికృష్ణ, వహాబ్, రాజ్‌బహదూర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టు బడిన ఇద్దరికి జరిమానా

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టు బడిన ఇద్దరికి జరిమానాతో పాటు జైల్ శిక్ష విధించారు. వాహన తనిఖీల్లో భాగంగా మధ్యం సేవించి డ్రైవ్ చేసిన ఇద్దరిని శుక్రవారం పోలీసులు గజ్వేల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా ఒకరికి రూ. 10వేలు జరిమానా విధించగా, మరోకరికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## వ్యాయామంతో మానసిక వత్తిడికి దూరం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వ్యాయామంతో మానసిక వత్తిడిని జయించవచ్చునని ఎస్ఐ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఎక్తదివాస్, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకోని జగదేవ్‌పూర్‌లో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రీక జీవన విధానంలో జీవనశైలిలో మార్పుల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, మానసిక వత్తిడి పెరుగుతున్నందున ప్రతి ఒక్కరు వ్యాయామాన్ని దిన చర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. అంతేగాకుండా ప్రతి రోజు వాకింగ్, రన్నింగ్,సైక్లింగ్ వంటి శారీరక కదలికలు అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్, యువజన సంఘాల సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో జాతీయ ఐక్యత దివాస్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దివాస్ శుక్రవారం ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు యువకులతో ఏక్తా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ కళాశాల నుండి బస్టాండ్ గాంధీ చౌక్ వరకు ఒకటే మొత్తం ఒకటే జాతి ఒకటే దేశం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసులు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రామకృష్ణ గౌడ్ పరామర్శ

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలం గర్మలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్కార్ నర్సింగారావు తల్లి కౌసల్య ఇటీవల మృతి చెందగా, శుక్రవారం జరిగిన ఆమె దశదినకర్మకి జేఏసీ కన్వీనర్, కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ నాయకులతో హాజరై, మృతురాలు చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గిద్ద ముత్తారం మాజీ ఎంపిటిసి పప్పుల శంకర్, నాయకులు బుర్ర శంకర్ గౌడ్, బొమ్మ శరత్ గౌడ్, వెంకట నాయక్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత జమాల్ షరీఫ్‌కు జూబ్లిహిల్స్‌లో అబ్జర్వర్ ప్రచార బాధ్యతలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కాంగ్రెస్ పార్టీ మైనార్టి విభాగ రాష్ట్ర మైనార్టి వైస్ చైర్మన్, న్యాయవాధి మహ్మద్ జమాల్ షరీఫ్‌ను జూబ్లిహీల్స్ ఉప ఎన్నిక సందర్భంగా పరిశీలకునిగా నియమిస్తూ బోరబండ డివిజన్‌ల ప్రచార బాధ్యతలను అప్పగిస్తూ టీపీసీసీ మైనార్టి ఇంచార్జి హెచ్‌ఎం షకీల్ నవాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ మాట్లాడుతూ జూబ్లిహీల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ ఘన విజయం సాధించబోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## జనగామ జిల్లాలో 14.14 కోట్ల ఆస్తినష్టం

**ప్రజాపక్షం/జనగామ :** మొంథా తుఫాన్‌తో జనగామ జిల్లాలో సుమారు 14 కోట్ల 13లక్షల 88 వేల రూపాయల ఆస్థి నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా. వ్యవసాయ శాఖ మినహా మిగతా శాఖల అధికారులు తమ ప్రాథమిక అంచనా రిపోర్టులు జిల్లా కలెక్టర్‌కు అందజేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలోని 12 మండలాల్లో ఇరిగేషన్‌ను సంబందించి 16 చోట్ల డ్యామేజ్ జరగగా దీని ద్వారా 3 కోట్ల 22 లక్షల 28వేల ఆస్తి నష్టం జరిగిందనారు. పంచాయితీ రాజ్ శాఖకు సంబందించి 71 చోట్ల నష్టం వాటిళ్లగా దాని విలువ 7 కోట్ల 39లక్షల రూపాయలు ఉంటుందని, ఆర్అండ్‌బి శాఖ పరిధిలో 24 చోట్ల డ్యామేజ్ జరగగా కోటి 71లక్షల 35వేల రూపాయలు, జనగామ మున్సిపాల్టీ పరిధిలో ఒక కోటి 61లక్షల 25వేల రూపాయలు, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీ పరిధిలో 20లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇలా జిల్లాలో 14కోట్ల 13లక్షల 88వేల రూపాయల నష్టం వాటిల్లింది. ఇక వ్యవసాయ శాఖకు సంబందించిన నష్టం అంచనా వేస్తున్నారు.

## జిల్లాలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/జనగామ:** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వయించారు. జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి ఛైర్మన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశ ప్రధానిగా దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివన్నారు. బ్యాంక్‌ల జాతీయకరణ, పక్కా ఇళ్ల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం వంటి అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశంలోనే గొప్ప ప్రధానమంత్రిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వంగాల కళ్యాణి, వేమళ్ల సద్ది, నర్మెట మండల పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ, పట్టణ మహిళ అధ్యక్షురాలు శ్రీలత, కిసాన్ సెల్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, నాయకులుగంగుల మల్లారెడ్డి, భూష పర్వతాలు, సీనియర్ నాయకులు రాజుగౌడ్, పాము నర్సింహులు, సమ్మయ్య, యాదగిరి, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, సలీం, సక్కుబాయి. ఉమ మహేశ్వరి, మున్నీబేగం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హత్యారాజకీయాలను ఖండించండి: కనకారెడ్డి

**ప్రజాపక్షం/జనగామ:** కాంగ్రెస్ హత్యా రాజకీయాలకు ప్రజలు, ప్రజాస్వామ్య వాధులు తీవ్రంగా ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ముఖ్యనాయకులు సమావేశం ఇర్రి ఆహల్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగాఈ మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చింత కాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్ గుండాలు సిపిఎం ఉమ్మడి రాష్ట్ర కమిటి సభ్యులు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావును సభ్య సమాజం తలదించుకునేలా కాంగ్రెస్ గుండాలు హత్య చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, రామావత్ మీట్యానాయక్, కళ్యాణం లింగం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మొంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి బాణాజీపేట వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉధృతంగా ప్రవహిస్తూ లో లెవల్ వంతెన కొట్టుకు పోయి ఇబ్రహీంపురం చెరువు మత్తడి వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో శుక్రవారం మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపూర్ చెరువు మత్తడి వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వెంటనే మరమ్మత్తు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మత్తడి వద్ద వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాణాజీ పేట వాగుపై వంతెన నిర్మాణం జరిగే వరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు డైవర్షన్‌కు కూడా అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వంతెన నిర్మాణానికి సుమారు రూ.10కోట్లు ఖర్చవుతుందని ఎమ్మెల్యే ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ సందర్శనలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో గోపిరామ్, ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారులు వినయ్‌బాబు, సీతారాం, పంచాయితిరాజ్ డీఈ రవీందర్, ఇరిగేషన్ ఏఈ సింధు, తహశిల్దార్ ఫణికిషోర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జిల్లా నాయకులు నరేందర్, బుచ్చయ్య, వ్యవసాయ మార్కెట్ డైరక్టర్లు రమేష్, సిద్దేశ్, బాషు మియా, మండల అధ్యక్షుడు రవిగౌడ్, నాయకులు భాస్కర్, రవి, శ్రవణ్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎఐయుటిసి జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ఏఐటీయూసీ ఆవిర్భవ పురస్కరించుకొని మండలంలోని, లింగాల ఘణపురం, కొత్తపెల్లి, నవాబుపేట, పటేల్ గూడెం, జీడికల్, వడిచర్ల, పలు గ్రామాలలో ఏఐటీయూసీ, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సదానందం ఆధ్వర్యంలో, జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 తేదీన ఏర్పడిన నాటికి 106 సంవత్సరాలు కావస్తుందని ఎన్నో పోరాటాలతాగాల ఫలితమే, 44 కార్మిక చట్టాలు ఇప్పటివరకు కాపాడుకునే ప్రయత్నం కొనసాగుతుందని ఏఐటియుసి ప్రతిఫలంతోనే కార్మికులకు, అండర్ దండలుగా అండదండలుగా ఉన్నాయన్నారు. తుఫాన్ వలన నష్టపోయిన, వరి, పత్తి తదితర పంటలకు, అధికారులు సర్వే నిర్వహించి, రైతులకు నష్టపరిహారం అందజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పక్కిరయ్య, వీరస్వామి, అంజయ్య, వెంకటేష్, రవి, కనుక రాజు, కుమార్, వెంకటేష్, చంద్రయ్య, యాదగిరి, మల్లేశం, వీరస్వామి, ఉపేందర్, రవి, రాములు, యాదగిరి, నాగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం అందించాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/దేవరుప్పల:** మండలంలో ఇటవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలో దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ మాట్లాడుతూ మండలంలో వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, ఎకరాకు వరికి రూ.50వేలు, పత్తికి రూ.75వేల నష్టపరిహారం అందించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి రైతు సర్కార్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులను ఆదుకుని మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, రవి, హనుమంతు, యాదగిరి, జెలెందర్ రెడ్డి, యాకయ్య, సోమనర్సయ్య, సత్తయ్య, అబ్బయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అబ్బసాయిలు, సాయిలు, రాజన్న, సుధాకర్, విద్యాసాగర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ శ్రీనివాసరావు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/జనగామ :** జనగామ డిపిఆర్ఓగా పనిచేసి పదవి విరమణ పొందిన కలవల శ్రీనివాసరావు సేవలు మరువలేనివని సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశురాములు, శ్రీభాష్యం శ్రేషాద్రి, పార్శంది వెంకటస్వామి, ఇర్రి మల్లారెడ్డి అన్నారు. గత 36 ఏళ్ల పాటు సమాచార పౌరసంబందాల శాఖలో పనిచేసి డిపిఆర్ఓగా శుక్రవారం పదవి విరమణ పొందిన శ్రీనివాసరావు సన్మాన సభ జిల్లా కలెక్టరేట్‌లోని టిఎన్‌జిఓ కార్యాలయంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమానికి కన్నా పరశురాములు అధ్యక్షత వహించగా శ్రీభాష్యం శేషాద్రి, పార్శంది వెంకటస్వామి, ఇర్రి మల్లారెడ్డిలు మాట్లాడారు. జర్నలిస్టులు, అధికారులతో కలివిడిగా ఉంటు అందరిని మన్ననలను పొందిన వ్యక్తి శ్రీనివాసరావు అన్నారు. ఎప్పటికి చిరునవ్వుతోనే పనులు చేసేవారని, అడిగిన సమాచారం ఇవ్వడంతో పాటు అందరికి పెద్దన్నగా, సమన్వయకర్తగా ఉండేవాడన్నారు. ఆయన ఎంచుకున్న మార్గం వేరే అయినా చివరకు జర్నలిస్టులు, పౌరసంబందాల శాఖలో ఉద్యోగిగా, ఎపిఆర్ఓగా, డిపిఆర్ఓగా విధులు నిర్వయించి అధికారుల మెప్పు పొందిన వ్యక్తి శ్రీనివాసరావు అని కొనియాడారు. ఆయన శేషజీవితం ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆనందకుమార్, కొత్తపల్లి కిరన్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, బండి శ్రీనివాస్‌రెడ్డి, సుంకరి భిక్షపతి, కాసాని ఉపేందర్, భాస్కర్, గణేష్, చౌదరపల్లి ఉపేందర్, తిప్పారపు ఉపేందర్, సంతోష్, కేమిడి ఉపేందర్, శివకుమార్, రమేష్, జమాల్ షరీఫ్, హాజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ తేజస్విని

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ని అదనపు కలెక్టర్ తేజస్విని శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా ఆమె వార్డులు, వ్యాక్సిన్ స్టోర్‌ను, ఫార్మసీ స్టోర్, ల్యాబ్ రికార్డులను కూడా పరిశీలించారు. వారి వెంట డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీతేజ, వైద్యులు శ్రీనివాస్, సృజన, దీప్తి, అరుణ, ఉమా, సుదర్శన్ రెడ్డి, తదితరులున్నారు.

## ఇందిర వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ఆర్‌బీ గెస్ట్ హౌస్‌లో మండల ఇంచార్జి బండకింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారితో కలిసి పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం బచ్చన్నపేట ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలో రోడ్డు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ రోడ్లను వెంటనే రిపేర్ చేయించాలని ఆర్అండ్‌బీ డీఈకి ఫోన్‌లో మాట్లాడి తొందరగా రోడ్డు బాగు చేయించాలన్నారు. అనంతరం కట్కూర్ గ్రామంలో ఇందిరాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, బాలకిషన్ గౌడ్, మహాత్మచారి, గౌస్, బాలరాజు, గుర్రపు బాలరాజు, రాములు, బాలరాజు, నజీర్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బారి నుండి రక్షణ కోసం భోజనశాలకు మెష్

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండలంలోని జెడ్పీహెచ్ఎస్ హిమ్మత్‌నగర్ పాఠశాల ఉపాధ్యాయులు మరోసారి దాతృత్వం చాటుకున్నారు. గతంలో వారు విద్యార్థుల కోసం రూ.30వేల వాటర్ ప్యూరిఫయర్ అందించగా శుక్రవారం పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన భోజనశాల కిటికీలు, వెంటిలేటర్లకు ఐరన్ మెష్‌తో ఫెన్సింగ్ వెల్డింగ్ చేయించారు. కోతులు విద్యార్థుల భోజనాలు చేస్తుంటే నానా భీభత్సం సృష్టించేవని, అంతేగాకుండా పాఠశాలకు సెలవు వస్తే భోజనశాల లోపల తిష్ట వేసి మలమూత్రాదులతో అపరిశుభ్రంగా చేసేవి. దీంతో ఉపాధ్యాయులు అంతా కలిసి రూ.21వేలు ఖర్చు భరించి ఐరన్ మెష్‌తో ఫెన్సింగ్ జాలీని వెల్డింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్, మాజీ ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్‌పర్సన్ రాపర్తి రమ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పాల్గొన్నారు.

## రూ.60వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన నాగపురి కిరణ్‌కుమార్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన పుప్పాల శ్రీకాంత్ అనారోగ్య కారణంగా చికిత్సకై పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు కాగా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రూ.60వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి కిరణ్‌కుమార్ అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డికి, నాగపురి కిరణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, థామస్, మైకల్, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఈనెల 5వ తేదీన నిర్వహించు కార్తీక పౌర్ణమి, గిరి ప్రదక్షిణ, లక్ష దీపోత్సవం, అఖండ జ్యోతి దర్శనం కార్తీక మాస ఉత్సవాల వాల్ పోస్టర్ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, సూపరిండెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండల కేంద్రం లోని కొత్త బస్టాప్ వద్ద మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి అనేక సేవలు అందించారని బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందన్నారు. గరీబి హటావో అంటూ ఎస్సీ ఎస్టీలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా నుండి ఎంపీగా గెలిచి, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలను(ఇండస్ట్రియల్) సంస్థలను నెలకొల్పడం జరిగిందన్నారు. యువతకు ఉపాధి మార్గం లాంటి అనేక అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి పటాన్చెరువు ప్రాంతాలలో అనేక లిమిటెడ్ కంపెనీలను ప్రోత్సహించి యువతకు ఉపాధి చూపించడంలో అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, వై వెంకటేశం, బాబు, బాల్రెడ్డి, కొమ్మాట సుధాకర్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## 2కె రన్ విజేతలకు బహుమతుల అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ, అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్తా దివాస్ సందర్భంగా 2కె రన్ కార్యక్రమంలో మండలంలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఈ పరుగు పందెంలో పాల్గొన్న విజేతలకు బహుమతులను మొదటి బహుమతి రాచకొండ అభినయ్ కి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, సునీత, రైటర్ రాజు, కానిస్టేబుల్ నవీన్, విజయ్, దయానంద్, అశోక్, హరీష్, కుమార్, ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ 2కె కార్యక్రమం

**ప్రజాపక్షం/పటాన్చెరు:** సదాశివపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ 2కె కార్యక్రమానిన భారత రత్న ఉక్కు మనిషి స్వాతంత్ర సమరయోధుడు అయినటువంటి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సదాశివపేట పట్టణ సిఐ వెంకటేష్, అధ్యక్షతన పోలీసు శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్, యూనిటీ 2కె ను పట్టణంలోని ప్రభుత్వ ,ప్రైవేటు కళాశాలల విద్యార్థిని విద్యార్థులను స్థానిక పోలీస్ స్టేషన్ నుండి శంభు లింగేశ్వర ఆలయం తెలంగాణ తల్లి విగ్రహం వరకు 2కె రన్ను నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలన

**ప్రజాపక్షం/కాటారం:** మండలంలోని ధన్వాడ, శంకరాంపల్లి, రేగుల గూడెం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడి నిర్మాణ పనులు,బిల్లుల చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంపిఓ గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోయాబిన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ కలాన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాపెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యంలో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మార్కెఫెడ్ ఆధ్వర్యంలో సోయాబిన్ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ నిర్ణయించిన కనీస మద్దతు దర రూ. 5,328 రూపాయలను కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించమన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు. అనంతరం సోయాబిన్ కొనుగోలు కేంద్రం పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలోన విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ సుదాకర్రెడ్డివైస్చైర్మెన్ వినయ్, సీనియర్ నేతలు రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సతీస్ మాజీ జడ్పీటీసీ ఆనంద్పటేల్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ భోదన తప్పనిసరి



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పని సరిఅని, విద్యార్థులు పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాదించాలని కంకోల్ ఉన్నత పాఠశాలను ఆకిస్మకంగా సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. పాఠశాలలో విద్యార్థుల ఉపాధ్యాయుల ఎంపిఆర్ఎస్ హాజరు నమోదు విదానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మనబడి కార్యక్రమంలో నిర్మించిన మధ్యాహ్నం భోజన పథకం షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల వాతావరణం బాగుందని ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతి రోజు మధ్నాహ్న భోజనం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు .పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పోరేషన్ మండల ప్రతేకఅధికారి రామాచారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో రన్ ఫర్ యూనిటీ




**ప్రజాపక్షం/గుమ్మడిదల:** గుమ్మడిదల మండల కేంద్రంలో మండల పోలీస్ స్టేషన్ ఆఫీసర్ లక్ష్మి కాంత రెడ్డి ,సిబ్బంది ఆధ్వర్యంలో భారత దేశ మొదటి ఉప ప్రధానమంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా గుమ్మడిదల మండల కేంద్రం నుండి బొంతపల్లి కమాన్ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్హెచ్ ఓ లక్ష్మి కాంతరెడ్డి మాట్లాడుతూ భారత దేశ మొదటి ఉప ప్రధాని మొదటి హోం మంత్రిగా పని చేసిన గొప్ప వ్యక్తి స్వాతంత్రం అనంతరం ముక్కలుగ ఉన్న 500 కు పైగా సంస్థానాలను భారతదేశంలో కలపడానికి ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా హైదరాబాదును నిజాం పాలన నుండి విముక్తి చేసిన యోధుడు అందుకే ఆయనను భారతదేశ ఉక్కు మనిషిగా వ్యవరిస్తారు.భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లబాయి పటేల్ జీవితము ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ముఖ్యంగా నేటి యువత చెడిపోవడానికి డ్రగ్స్ ను వాడుతున్నారని యువత డ్రగ్స్ కు అలవాటు కాకుండా ఇలాంటి నేతలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనా వైపు చూడాలని యువకులకు విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు చిమ్ముల గోవర్ధన్రెడ్డి, మద్ది ప్రతాప్రెడ్డి, కుమార్ గౌడ్, పుట్ట నరిసింహారావు, గోవర్ధన్ గౌడ్, కావలి ఐలేష్, తుడుం శ్రీనివాస్ రెడ్డి బిక్షపతి రెడ్డి, కావలి శంకర్ యాదవ్, మంగయ్య, షేక్ హుస్సేన్, వెంకటరామిరెడ్డి పోలీసు సిబ్బంది యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా నిధులలో అవినీతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మున్సిపల్ కార్యాలయంలో దసరా బతుకమ్మ నిధులలో అధికారులు అవినీతికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కంటెస్టెంట్ ఎస్ పీ కే సాగర్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ ఎదురుగా టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కంటెస్టెంట్ ఎస్పీకే సాగర్ మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం సద్దుల బతుకమ్మ, గ్రీన్ బడ్జెట్ నిధుల విషయాలలో అవకతవకలకు మున్సిపాలిటీ కార్యాలయం పాల్పడిందని ఆరోపించారు. సద్దుల బతుకమ్మ 2025 సంవత్సరం 30 లక్షల రూపాయలు, గ్రీన్ బడ్జెట్ వనమహోత్సవం కొరకు 18 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము కేటాయించడం జరిగిందని, మొత్తం 48 లక్షల రూపాయల నిధులను సకాలంలో మున్సిపాలిటీ అధికారులు నిధులు వినియోగించకుండా తప్పుదారి పట్టిస్తూ ప్రజలకు అధికారుల కల్లు కప్పి చేయని పనులు చేసి నట్టుగా ఫోటోలను చిత్రీకరిస్తూ ఫోటోలను క్రియేట్ చేస్తూ బడ్జెట్ కొరకు కలెక్టర్ కు పంపించా రన్నారు. చేయని పనులు చేసిన ట్టుగా చిత్రీకరించి 48 లక్షల రూపాయలను ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి మున్సిపాలిటీలో జరిగిన నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపి అధికారుల పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సాగర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గంధం రాకేష్, జస్వంత్, మామిడి శ్రీకాంత్, కళ్యాణ్, శ్రీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పటాన్చెరు:** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ మరణించిన విషయం విదితమే నియోజకవర్గ పరిధి లోని మాజీ ప్రజాప్రతినిధులు ,సీనియర్ నాయకులతో కలిసి కోకాపేటలోని హరీష్‌రావు నివాసానికి వెళ్లారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం హరీష్‌రావు ను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటీసీలు సుదాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మాజీ ఎంపిపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం, యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## 100 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి పోలీస్ స్టేషన్ నుండే శ్రీకారం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలో 100 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి ముందుగా పోలీస్ స్టేషన్ నుండే శ్రీకారం చుట్టను న్నారు. ఈ క్రమంలో శుక్రవారం భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఏర్పాట్లను పరిశీలించారు. 100 ఫీట్ల రోడ్డు నిర్మాణం కోసం పోలీస్ స్టేషన్ కాంపౌండ్ మొత్తం కూల్చనున్నారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్డుకు ముందువైపులా ప్రజలకు ఉపయోగపడే కాంప్లెక్స్ లు నిర్మిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇదే స్థలంలో ఓ బ్యాంకు పెట్టేందుకు ఆ నమూనాను నిర్మించి బ్యాంకుకు ఇస్తామన్నారు. ఈ పనులు రెండు రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ముందుగా కాంపౌండ్ వాల్ కూల్చివేసి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చెట్లను తొలగించి క్లీన్ చేయాలని ఎస్ఐ రేఖ అశోక్ కు సూచించారు. ఈ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్ రావు. విజేందర్, పిఆర్‌ఓ ఈ వర్షిత పాల్గొన్నారు.

## కెటిపిపిలో నిఘా వారోత్సవాలలో బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం లోని చెల్పూర్ పరిధిలో గల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు లో శుక్రవారం నిఘా వారోత్సవాలలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ చిట్టిప్రగడ శ్రీ ప్రకాష్, విజిలెన్స్ ఆఫీసర్ తాడూరి రఘుపతి హాజరయ్యారు. ఈ నిఘా అవగాహన వారోత్సవాలు సర్వీస్ బిల్డింగ్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం పని చేస్తున్న సంస్థ మీద నిఘా ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు సంస్థపై నిర్లక్ష్య ధోరణి పక్కకు పెట్టి అవగాహన కలిగి ఉండాలన్నారు. కేటిపిపి లోని అన్ని విభాగాల పై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఎస్ఈలు, డిఈలు ఇంజనీర్ అధికారులు, అసోసియేషన్ నాయకులు మహిళా ఉద్యోగులు జన్కో పోలీసులు, ఫైర్ సిబ్బంది, కార్మికులు పాల్గొనగా వీరందరితో ప్రతిజ్ఞ చేయించారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** అధిక వర్షాలమూలంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు బొల్లు సరోత్తం రెడ్డి అన్నారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో కురిసిన అధిక వర్షాల మూలంగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి, పత్తి, మిర్చి, పసుపు పంటలు చేతికి వచ్చే దశలో వరుణుడు రూపంలో నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ప్రస్తుతం దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని, చలి వాగు పరిసర ప్రాంతాల రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని,వరి కొట్టుకుపోయి,పొలాల్లో ఇసుక మేటలు ఏర్పడ్డాయని వారిని ఓదార్చే వాళ్లే లేరని, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి పంట నష్టం సర్వే చేయించి,నష్ట పోయిన రైతులకు ఎకరానికి తక్షణ సహాయం కింద 20000/చొప్పున నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొద్దు సదానందం, అంబాల రమేష్, వేమ వీరయ్య, ఊరుగొండ సమ్మయ్య, రాసమల్ల సంపత్, సంగి రవి, అబ్బేంగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి పోరాట ఫలితమే మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ జాబ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఎఐటియుసి గుర్తింపు సంఘంగా పోరాట ఫలితంగానే గెలిచిన మొదటి స్ట్రక్చర్ మీటింగ్ లోనే మైనింగ్ స్టాఫ్ సిబ్బందికి అన్ఫిట్ తర్వాత సూటబుల్ జాబు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరడంతో అమలు చేస్తూ 1299 సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా తెలిపారు. ఈ మేరకు ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమారులకు ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైనింగ్ స్టాఫ్ ఎన్నో ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్న మైనింగ్ స్టాప్ డిమాండ్ నెరవేరడం పై మైనింగ్ స్టాప్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్య కారణాల వలన ఎంతోమంది మైనింగ్ స్టాప్ సిబ్బంది అన్ఫిట్ అయిన తర్వాత సర్ఫేస్ మజ్దూర్ గా చేయడం ఇష్టం లేక అంతరాత్మను చంపుకొని పూల అమ్మిన చోటే కట్టెలమ్మిన చందంగా భావించి ఆర్థిక అవసరాల కోసం కొంతమంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల బాధను అర్థం చేసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తర్వాత మొట్టమొదటి స్ట్రక్చర్ కమిటీలో మైనింగ్ స్టాప్ సూటబుల్ జాబ్ కావాలని కోరడం జరిగిందన్నారు. గతంలో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి ఉన్నప్పుడు మైనింగ్ స్టాప్ కు సూటబుల్ జాబ్



ఇప్పించిన ఘనత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ దే..! వన్ టైం మెజర్ కింద ఈరోజు వరకు మెడికల్ అన్ఫిట్ అయి సర్ఫేస్ మజ్దూరుగా చేస్తున్నటువంటి మైనింగ్ సిబ్బంది అందరికీ సూటబుల్ జాబ్ ఇవ్వాలని పట్టుబట్టగా యాజమాన్యం ఒప్పుకోవడం జరిగిందని వివరించారు.అది సర్క్యులర్ రూపంలో కూడా యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. అన్ని వర్గాల కార్మికుల కోసం పోరాడే ఒకే ఒక యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాత్రమేనని, మైనింగ్ స్టాప్ సిబ్బంది రానున్న రోజుల్లో ఏఐటీయూసీకి అండగా నిలుస్తూ బలోపేతంలో మైనింగ్ సిబ్బంది సహకరించాలని ఆసిఫ్ పాషా విజ్ఞప్తి చేశారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** తుఫాను కారణంగా తడిసిన దాన్యం, దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ్థక్రవారం చలివాగును పరిశీలించి కుందనపల్లిలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు, తడిసిమొలకెత్తిన ధాన్యాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అసలు అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. తడిసిన దాన్యం పారాబాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని సూచించారు.దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవ నివేదికలను సమీకరించాలని ఆదేశించారు. ఆ నివేదికలను పరిహారం చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపింస్తామని తెలిపారు. కుందనపల్లిలో రైతుల సౌకర్యార్థం ఐకేపి తరఫున శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తుఫాను వల్ల వాగులు,



వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కుందనపల్లి వాగును పరిశీలించిన కలెక్టర్, వరద ఉధృతి తగ్గే వరకు ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ , పొన్నం బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తుపానుతో దెబ్బతిన్న పంటలకు పరి హారం ఇచ్చేందుకు చర్యలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తుఫాను కారణంగా తడిసిన దాన్యం కొనుగోలు, దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ్థక్రవారం మండలం కుందనపల్లిలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు, తడిసిన మరియు మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అసలు అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. తడిసిన దాన్యం పారాబాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని సూచించారు. దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవ నివేదికలను సమీకరించాలని ఆదేశించారు. ఆ నివేదికలను పరిహారం చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వానికి పంపింస్తామని తెలిపారు. కుందనపల్లిలో రైతుల సౌకర్యార్థం ఐకేపి తరఫున శాశ్వత ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. తుఫాను వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కుందనపల్లి వాగును పరిశీలించిన కలెక్టర్, వరద ఉధృతి తగ్గే వరకు ప్రజలు వాగులు దాటే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి కంది ప్రాంతంలో రూ. 10 లక్షల హషీష్ ఆయిల్ పట్టివేత

**ప్రజాఫక్షం/కంది:** విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి నుంచి తయారు చేయబడిన రూ. 10 లక్షల విలువ చేసే 964 గ్రాముల హపీష్ ఆయిల్ అక్రమంగా హైదరాబాద్‌కు తరలిస్తున్న సమయంలో శుక్రవారం సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌పోర్స్ మెంట్ టీమ్ పటుకున్నారు. గంజాయి డ్రగ్స్ హపీష్ ఆయిల్ లాంటి మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న పలుమార్లు ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన ఘటనలు హైదరాబాద్ కాటేదాన్ బందవన్ కాలనీకి చెందిన అనిల్ కుమార్ యాదవ్‌పై ఉన్నాయి. ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ మళ్లీ విశాఖ ఏజెన్సి ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రవాణ చేస్తున్న అనిల్ కుమార్ ను సంగారెడ్డి ఎన్‌పోర్స్ మెంట్ టీమ్ పట్టుకున్నారని మెదక్ డిప్యూటీ కమీషనర్ జె హరికిషన్ తెలిపారు. విశాఖ ఏజెన్సీ నుంచి హపీష్ ఆయిల్ హైదరాబాద్ కు రవాణా అవుతుందనే పక్కా సమాచారం మేరకు ఎన్‌పోర్స్ మెంట్ మెదక్ టీమ్ అక్షయ పౌండేషన్ కంది ప్రాంతంలో తనీఖీలు చేపట్టారు . కంది నుంచి శంకర్‌పల్లి కి వెళ్లే రహదారిలో తనిఖీలు హషీవ్ ఆయిల్ పట్టుకున్నారు. నిందితుడిని కూడ అరెస్టు చేశారు. అతడి వద్ద ఉన్న రూ. 10 లక్షలు విలువ చేసే



హపీష్ ఆయిల్‌ను స్వాదీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌నల్ అప్పగించారు. హషీప్ ఆయిల్‌ను పట్టుకున్న కేసును ఏఈఎస్‌కి శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలోఎన్ పోర్స్ మెంట్ సేవలు గాంధీ నాయక్ వీణా రెడ్డి చంద్రశేఖర్, ఎస్సైలు ,అనిల్ కుమార్, యాదయ్య దీలిప్ కుమార్, కానిస్టేబుళ్లు అలీం ఆహ్మాతుల్లా ఖరీం రామరావు నాయక్ మోహన్ ఉమారాణి ,వివేక్ సయ్యద్ మూజామిల్ పట్టుకున్నారు. హాఫీఫ్ ఆయిల్ పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌పోర్ప్‌మెంట్ డైరెక్టర్ పానావాజ్ ఖాసీం అభినందించారు.

# యువతి గల్లంతైన బొల్ల మత్తడిని సందర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఏబీ తండా సమీపంలోని బొల్ల మత్తడి మద్ద రెండు రోజుల క్రితం యువతి గల్లంతైన ప్రదేశాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. వరద ఉదృతిని కడియం స్థానిక నాయకులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా బొల్ల మత్తడి వద్ద మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. గల్లంతైన యువతి మృతదేహాన్ని శుక్రవారం ఉదయం గుర్తించినట్లు పోస్టుమర్టం నిమిత్తం జనగామ ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక ఎస్‌ఐ రామారావు ఎమ్మెల్యే కడియంకు వివరించడం జరిగింది. అక్కడే ఉన్న యువతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. యువతి మృతి కుటుంబ సభ్యులు ఆమె మృతిపై అనుమానం వ్యక్తం చేయడంతో విచారణ జరుపాలని పోలీసులను ఆయన ఆదేశించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ద్వారా రూ.5లక్షల ఆర్థిక సహాయం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని తహాశిల్దార్‌కు కడియం సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, బిక్షపతి, మోహన్‌రావు, రాజేష్ నాయక్, సుదర్శన్, శ్రీనివాస్, సుధాకర్ బాబు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ

**ప్రజాపక్షం/గణపురం:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రఘుపతి గౌడ్, రమ దంపతుల కుమారుడు గాజర్ల చింటూ గౌడ్ శుక్రవారం నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన గాజర్ల చింటూ గౌడ్ కు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో దూల కుమారస్వామి గౌడ్, నారగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.

## కాకతీయుల శిల్ప సంపద అద్భుతం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల శిల్పసంపద ఎంతో అద్భుతమని చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలని భూపాలపల్లి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సిహెచ్ చిట్టూరి రమేష్ బాబు అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి నందీశ్వరుడు పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రలు పూల మాలలను అందజేశారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట గణపురం ఎస్‌ఐ రేఖ అశోక్ ఉన్నారు.

## ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యం ఉక్కుమనిషి పటేల్

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ఉప ప్రధాని కేంద్ర హోమ్ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మంగపేట పోలీస్ శాఖ అధ్యర్యంలో 2కె రన్ పర్ యూనిటీ కార్యక్రమం స్థానిక ఎస్‌ఐ టీవీఅర్ సూరి అధ్యర్యంలో సుమారు 200 మందితో అంగ రంగా వైభావంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేంచి ఎస్‌ఐ సూరి మాట్లాడుతూ, భారత స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థనంతో కలిపి భారత్ లో విలీనం కాలేదు దేశానికి మొదటి ఉప ప్రధాని హోం శాఖ మంత్రిగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఆటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న చిన్న రాజ్యలను భారతదేశం దేశంలో కలపడానికి విశేషమైన కృషి చేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ లు యువజన సంఘాలు పాల్గొన్నారు.

## సిల్క్ రిసోర్స్ శిక్షణా కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని టస్సర్ కాలనీలో కేంద్ర సిల్క్‌బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యంత్రాలతో ఇచ్చే శిక్షణా కేంద్రాన్ని శాస్త్రవేత్తలు దీపక్ చౌదరి,అశోక్ దేశాయి శుక్రవారం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సిల్క్ రిసోర్స్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దారాన్ని సులువుగా తీయడంలో ఈ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని మహిళలు కూడా సులువుగా దారం తీయవచ్చని అన్నారు. ఇలాంటి శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని మరింత లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల అధికారి సమ్మయ్య, టస్సర్ రిసోర్స్ సెంటర్ సంఘం మండల అధ్యక్షుడు గొర్ర బాపు తదితరులు పాల్గొన్నారు.

## వయోమిత్ర హోమియో ఆరోగ్య శిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** డీఎంహెచ్‌వో మల్లిర్జున్‌రావు రావు రామాంతపూర్, హైధరాబాద్‌లోని డీకే ప్రభుత్వ హోమియో ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వయోమిత్ర హోమియో ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో లబ్దిరులకు ఉచితంగా ఔషదాలు పంపిణి చేయబడగా తీవ్రమైన వ్యాధులు ఉన్నవారిని హైధరాబాద్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించాలన్నారు. వైద్యులు సూచించిన మందులను సమయానికి తీసుకోవాలని, నిర్దిష్ట వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

# కార్మిక హక్కులు కాలరాస్తున్న పాలకవర్గాలు

## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబాబాద్ :**బహుళ జాతి సంస్థల కార్పొరేట్లకు దాసోహమై కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకవర్గాల విధానాలపై కార్మిక రంగం సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా కార్మిక నాయకుడు బొల్లం ఉప్పలయ్య అరుణ పతాకాన్నిఎగురవేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని, స్వాతంత్ర పోరాటంలో పాల్గొని, స్వాతంత్ర అనంతరం పాలకవర్గాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించి, 8గంటల పనివిధానం, 44 రకాల కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఏఐటియుసిదేనని, కార్మిక వర్గం పోరాటలతో సాధించుకున్న చట్టాలు మోదీ అవలంబించే కార్పొరేట్ల అనుకూల విధానాల వలన కార్మిక రంగం ప్రమాదంలో పడిందని, ఈ నేపథ్యంలో కార్మికులు సంఘటిత ఉద్యమాలతో హక్కుల రక్షణ కోసం కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కలగూర నాగరాజు, అప్పల వెంకన్న, బొల్లం అనిల్, వెంపటి ఉదయ్, బాలాజీ, చందు, ప్రవీణ్, బొబ్బిలి, మధు, బొడ్డు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఐటియుసి ఆవిర్భావ దినోత్స వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మొరిపిరాల, కొండూరు గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ జెండాను జిల్లా కార్యదర్శి, మండల అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. 4 లే బర్ కోడ్‌లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు అందించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలపాక సోమయ్య, రమేశ్, చెడుపాక అంజయ్య, కుక్కల మహేందర్, బంధు యాకయ్య, రమేశ్, ప్రభాకర్, శ్రీకాంత్, ప్రశాంత్, కదిరి రవీందర్, రామారపు రంజీత్, పెండ్లి వెంకన్న, పెండ్లి రమేశ్, మామిడి శ్రీనివాస్, రవి, వెంకటయ్య, రామచంద్రు, సురేష్ యాదవ్, ఎల్లయ్య, రాకేష్, నరేశ్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/పరకాల :** ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాళులు అర్పించారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్ట మొదటి మహిళ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు.సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారని,దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు.

## 2న ఎస్సార్ ఎడ్యుకేషన్ అకాడమీ టెస్ట్ 'సాట్ 'క్యూ'

### ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎ. వరదారెడ్డి




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడం, ఉన్నత విద్యా అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా ఎస్సార్ ఎడ్యుకేషన్ అకాడమీ ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రత్యేక ప్రతిభా పరీక్ష "సాట్ 'క్యూ' –ఎస్సార్ ఎడ్యుకేషన్ అకాడమీ టెస్ట్" ఈ ఏడాది నవంబర్ 2, 2025 (ఆదివారం) ఉదయం 10:00 గంటల నుండి 12:45 గంటల వరకు జరగనుందని ఎస్సార్ విద్యా సంస్థల చైర్మన్ ఎ. వరదా రెడ్డి తెలిపారు. శుక్రవారం "సాట్ 'క్యూ' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష ఇంటర్మీడియట్‌లో చేరబోయే 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడుతుందన్నారు. పరీక్షా కేంద్రం ఎస్సార్ ఎడ్యుసెంటర్,ప్రైవేటు లిమిటెడ్., టీచర్స్ కాలనీ, హన్మకొండలో ఏర్పాటు చేశారని, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ లలో 10వ తరగతి స్థాయిలో మొత్తం 75 ప్రశ్నలు (ప్రతి సబ్జెక్ట్‌కు 25) ఉంటాయని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్‌లు, 100 శాతం స్కాలర్‌షిప్ పొందే అవకాశం,ఐఐటీ జేఈఈ, నీట్ కోచింగ్‌లో ప్రవేశం పొందే అర్హత లభిస్తుందని తెలిపారు. ఎంపీసీ స్ట్రీమ్–జేఈఈ మెయిన్, అడ్వాన్స్(ఫోకస్ ప్రైమ్/ ఫోకస్ ప్లస్ / ఫోకస్ / స్పార్క్ / టైటాన్),బైపీసీ స్ట్రీమ్ – నీట్ అండ్ ఎమ్సెట్(ఫోకస్ ప్రైమ్ / టైటాన్)లలో ప్రవేశం పొందవచ్చిన తెలిపారు.ఎస్సార్ ఎడ్యుకేషనల్ ఆకాడమీ తన 50 ఏళ్ల విద్యా ప్రావీణ్య సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, దేశంలోనే ఉత్తమ స్థాయిలో విద్యా నాణ్యతను అందించడమే లక్ష్యంగా సాట్ 'క్యూ' పరీక్షను నిర్వహిస్తోందని అకాడమీ చైర్మన్ వరదా రెడ్డి తెలిపారు."ప్రతిభను గుర్తించడం, ప్రోత్సహించడం తమ ఎస్సార్ అకాడమీ ప్రధాన ధ్యేయం అని, విద్యార్థులు ఈ పరీక్ష ద్వారా తమ ప్రతిభను నిరూపించుకోవడంతో పాటు, ఉత్తమ స్కాలర్‌షిప్ అవకాశాలను పొందగలరు," అన్నారు. పరీక్షకు నమోదు కోసం విద్యార్థులు సమీపంలోని ఎస్సార్ బ్రాంచ్‌ను లేదా ఫోన్ 96421 17378, 91549, 89356, 88862 87456, 91548 54700, 96421 17330, 96421 17830, 96421 14698 నెంబర్ లను సంప్రదించవచ్చునని తెలిపారు.

## గోపాల్ పూర్ చెరువు కోత ప్రభావిత ప్రాంతాల పరిశీలన

### ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాల్ పూర్ చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్, శాంతినగర్ తదితర కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో ఇంటి ఇంటికి తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా నీట మునిగిన ఇళ్లలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను స్వయంగా గమనించిన ఎమ్మెల్యే ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా నాశనం కావడంతో పాటు సుమారు రెండు అడుగుల మేర బురద పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలను చూశారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు చెరువులోని నీటిని తక్షణం బయటకు పంపించే చర్యలు చేపట్టాలని, కాలనీలలో బురద తొలగింపు, చెత్త తొలగింపు, దుర్వాసన నివారణ చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రభావిత కుటుంబాలకు అవసరమైన ఆహారం, తాగునీరు, ఔషధాలు మరియు తాత్కాలిక నివాస సదుపాయాలను అందించాలని సూచించారు. తదుపరి బాధితులను పరామర్శిస్తూ "ప్రజలు ఆందోళన చెందకూడదు. ప్రభుత్వం మీతో ఉంది. ప్రతి బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సందర్శనలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్పొరేటర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్

**ప్రజాపక్షం/దామెర:** కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుత్తురు సత్యం తల్లి లచ్చమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల బీఆర్ఎస నాయకులు గండు రామకృష్ణ, ముదిగొండ కృష్ణమూర్తి, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యుడు, సినీ దర్శకుడు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రముఖ తెలుగు సినీ దర్శకులు వంగ సందీప్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మయూరి రామేశ్వర్‌రావులు తదితరులు ఉన్నారు. పూజానంతరం సందీప్‌రెడ్డికి శ్రీ భద్రకాళి శేషు మహాదాశీర్వచనం నిర్వహించి ధర్మకర్తలు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందించారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా భక్తులు దీపారాధన నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేవస్థానానికి విచ్చేసిన ముత్తైదువులకు వాయినాలు అందజేశారు.

## ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలి

### ఎఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

**ప్రజాపక్షం/ వరంగల్ :** మొంథా తుఫానుతో పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఎకరానికి రూ.30 వేల సహాయాన్ని ప్రకటించి తక్షణమే అమలు చేసి భరోసా కల్పించాలని, అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరగగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన మొంథా తుఫానుతో రూ.5 లక్షల మంది అన్నదాతల కుటుంబాల బ్రతుకులు ఆగమ్య గోచరంగా మారిందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అనేక కష్టాలను దాటుకుని పంటలు పండిస్తే చేతికి వచ్చే దశలో అధిక వర్షాలు, తుఫాన్లు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫానుతో రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, నల్లగొండ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలలో సుమారు పది లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం నాలుగు లక్షల 47 వేల ఎకరాలలో దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కలు వేశారని, ఇది సరైంది కాదని, తక్షణమే క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన పంటలను నిర్దిష్టంగా అంచనా వేయాలన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా ఎకరాకు రూ.30 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, అలాగే వ్యవసాయ పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు బాధిత ప్రజలను రైతులను కాపాడుకునే విధంగా ముందస్తు ప్రణాళికలను నిధులను సిద్ధం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్, సింగతి మల్లికార్జున్, నాగెల్లి కొమురయ్య, వక్కల కిషన్, వద్యు తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓను కలిసి బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండల ఎంపిడిఓగా నూతన బాధ్యతలు చేపట్టిన అద్వైతను మాజీ ఎంపిపి వేముపల్లి ప్రకాష్‌రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్, వల్లెపు శ్రీనివాస్, మర్రి కవితా రామస్వామి, బోడ పూలు నాయక్, బాదావత్ బాలకిషన్ సుమన్, వల్లెపు సోమయ్య, ఆబోతు అశోక్ యాదవ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బుస్సాపూరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలోని బుస్సాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చల్వాయిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించినారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎ క్యూ నార్మ్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలనీ వచ్చిన ధాన్యాన్ని ఎఫ్ ఎ క్యూ నార్మ్స్ ప్రకారం ఉన్నదా లేదా



ప్రతి పిపిసి సెంటర్ వద్ద వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో పిపిసి ఇనాచార్జి చెక్ చేసి మిల్లులోకి తరలించవలసిందిగా సూచించారు ఇట్టి కార్యక్రమంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడినచో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా క్యాన్సల్ చేయబడునని ఎలాంటి సమస్య ఉన్న జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము టోల్ ఫ్రి నెంబర్ 93474 16178 నందు ఫిర్యాదు చేయవలసినదిగా రైతులు కూడా ఎఫ్ ఎ క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తరలించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్‌రావు పౌర సరఫరాల జిల్లా మేనజర్ రాంపతి,డిసిఓ సర్దార్ సింగ్,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలన

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇనచార్జి వొడితల ప్రణవ్



**ప్రజాపక్షం/కమలాపూర్ :**మొంథా తుఫాన్ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపించామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ మండల పరిధీలోని అంబాల, కమలాపూర్, బత్తివానిపల్లికమలాపూర్, ఉప్పల్‌దేశరాజుపల్లి, కన్నూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన ప్రాంతాలను, రోడ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కోతకు వచ్చిన సమయంలో ఇలా జరగడం బాధకరమని, ఇప్పటికే ఐకెపి సెంటర్లలో కొనుగోలు ప్రారంభించామని, ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధీగా ఉందని అన్నారు. శుక్రవారం వరంగల్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించామని కోరామని, పూర్తిస్థాయి నివేదిక ఆధారంగా మొంథా తుఫాన్ నష్టంపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందజేస్తామని అన్నారు. పలువురు రైతులు ప్రణవ్ ను చూడగానే కన్నీరు పెట్టుకోగా అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసాను అందించారు.

**అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ప్రణవ్:**తుఫాన్ నష్టంపై అంచనావేసి యుద్ధప్రాతిపదికన తెగిన కల్వర్టులు, రోడ్ లను మరమ్మతులు చేపట్టాలని, మిల్లర్లు సకాలంలో వడ్లు కొనుగోలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రణవ్ దీనికి సంబంధించిఅధికారులతోఆయనఫోన్‌లోసంభాషించారు.

## ఘనంగా రన్ ఫర్ యూనిటీ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలం పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ 3కె రన్ ప్రారభించిన పస్రా సిఐ దయాకర్ శుక్రవారం ఉదయం 6:30నిముషాలకు పస్రా చౌరస్తా నుండి గోవిందరావుపేట వరకు 3కె రన్ ప్రారంభించిన సిఐ దయాకర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ హోం శాఖ మాత్యులుగా దేశానికి ఎన్నో సేవలు అందించారని అని అన్నారు ఈ 3కె రన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ట్రైనీ ఎస్ఐ లు అంజనేయులు,సతీస్ పోలీస్ సిబ్బంది వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దొడ్డి మోహన్ రావు అధ్వర్యంలో వాకర్స్ యువజన సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు యువత పాల్గొనడం జరిగిందిని వారందరికి అభినందనలు తెలిపారు .

## రాష్ట్రస్థాయి కేలో ఇండియా వుషూ పోటీల్లో మానుకోటకు గోల్డ్ మెడల్

క్రీడాకారులను అభినందించిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**రాష్ట్రస్థాయి కేలో ఇండియా వుషూ పోటీలో మానుకోటకు చెందిన 22 విద్యార్థినులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను మహబూబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ అభినందించారు. అక్టోబర్ 26న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా వుషు ఉమెన్స్ లీగ్ 2025 పోటీలలో మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన 22 మంది వుషు సిస్టర్స్ అకాడమీ విద్యార్థినిలు గోల్డ్ మెడల్ పథకాలు సాధించారు. ఈ సందర్భంగా అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అకాడమీ కోచ్ జహీద్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరైన అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన 22 మంది విద్యార్థినీలకు గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ రావడం సంతోషకరమని, మానుకోట క్రీడలకు పుట్టినిల్లు అని, ఉమ్మడి జిల్లాలకు రాష్ట్రస్థాయిలో అన్ని క్రీడలకు గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వుషు క్రీడలలో మెడల్స్ సాధించిన విద్యార్థులు రానున్న కాలంలో జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మానుకోట ప్రాంతంలో ప్రభుత్వం స్టేడియంను నిర్మించి అన్ని రకాల క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ స్టేడియం నిర్మాణానికి సహకరించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. మాస్టర్స్ ఆయేషా తస్నీమ్, సోహ, పేరెంట్స్ పి రమణ, ఉమా, పెరుగు కుమార్ వీరవెల్లి రవి,కే మహోస్నవి, ఎండి జోహా, బి నిహారిక బి. జెస్సి, టి గీత, పి కీర్తన ,పి లాస్య, ప్రియ, ఏ దీప, ఎండి సహిస్తా, మినహా తిరదోస్కె మినహా పిర్దోస్, సిహెచ్ లిప్సిక, ఎండి రుబీనా, ఏ అమూల్య, బి హిమబిందు, మదిహా ఫిర్దోస్, నసీరీన్ బేగం పాల్గొన్నారు.




## ఘనంగా ఎఐటియుసి జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ములుగు:**కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యశాలలో ఘనంగా ఏఐటియూసి జెండాలను ఆవిష్కరించి ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఆవిష్కరించారు. 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో ఏర్పడిన ఏఐటియూసి, ఆనాడు యూనియన్లు పెట్టుకునే హక్కు సాధించుకోవడం జరిగిందని, వేతనాలు చెల్లింపు చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు చట్టం, ఫ్యాక్టరీల చట్టం, ఈఎస్ఐ చట్టం, ప్రావిడెంట్ ఫండ చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, బోనస్ చెల్లింపు చట్టం, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేయాలన్న చట్టం, బాల కార్మిక నిషేద చట్టం, ఉద్యోగ పదవి విరమణ పెన్షన్ పథకం, భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమ చట్టం, ఉపాధిహామీ చట్టం, వీటితో పాటు 44 కార్మిక చట్టాలను ఏఐటియూసి అగ్రభాగాన నిలబడి, పోరాటాలు, ఉద్యమాలు చేయడం ద్వారా సాధించుకోగలిగామని చెప్పడానికి ఏమాత్రం సంకోచించడం లేదని, పై చట్టాలన్ని నేటికి అమలవుతున్నాయన్నారు. ఈ సందర్భంలో నూట ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని 106వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మికుల వ్యతిరేక ప్రమాదకర విధానాలను ఎదురుకోవడం, అత్యంత ప్రాధాన్యత అంశమని, సబ్బండ కార్మిక వర్గాలు సాధించుకున్న చట్టాలను రక్షించుకోవడం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి 44 కార్మిక చట్టాలను యధావిధంగా కాపాడుకోవాలని, లాభాలలో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తున్న అన్నింటిని, మరల ప్రభుత్వ రంగంలోని తీసుకువచ్చే వరకు వాటి పోరాట స్పూర్తితోని ఉద్యోగ, కార్మిక, కాంట్రాక్ట్, థర్డ్ పార్టీ, స్కీం వర్కర్స్, కర్షకులు, కార్మిక వర్గం, క్రియాశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, ఏఐటియూసి మండలాధ్యక్షుడు పెద్దకాసు వినోద్, కొత్తూరు శ్రీనివాస్, సమత, కళావతి, రాజయ్య, బాలు, బాల్ సింగ్, సమత, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి రైతుల పట్ల ఉన్న ప్రేమ ఇదేనా..?

మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో చూసే ఓపిక, సమయం ముఖ్యమంత్రికి లేదా...ముఖ్యమంత్రికి రైతుల పట్ల ఉన్న ప్రేమ ఇదేనా..గాలి మాటల ముఖ్యమంత్రి, గాలి తిరుగుడు.. పంట నష్టపరిహారం ప్రతి ఎకరాకు, ప్రతి రైతుకు అందివ్వకపోతే రైతులతో మరో ఉద్యమం తప్పదు.. వర్షాలతో తడిసిన పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ పంట నష్టపరిహారం అంచన వేయడానికి హెలికాప్టర్‌లో తిరుగుతున్న ముఖ్యమంత్రి, క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలని, వరంగల్, నర్సంపేట రైతులు సర్వస్వం కోలిపోయి తీవ్రమైన మానసిక వేదనలో ఉన్నారన్నారు. తేమ శాతం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, తడిసిన మొక్కజొన్న, పత్తి, వరి ధాన్యాలను ప్రభుత్వం వెంటనే ప్రతి క్వింటాకు సరైన ధరతో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దివాస్



**ప్రజాపక్షం/ములుగు:**భారతదేశ ఐకమత్య శిల్పి సర్దార్ వల్లభ బాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో జాతీయ ఐక్యత దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వ విద్యాలయ ఛాన్సలర్ ప్రొఫెసర్ వైఎస్ శ్రీనివాస్ సర్దార్ పటేల్ సేవలను స్మరించి, ఆయన భారత రాజకీయ ఏకీకరణలో పోషించిన కీలక పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన నాయకత్వంలో 560కు పైగా సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేయడం ద్వారా పటేల్ చరిత్రలో అపూర్వమైన స్థానం సంపాదించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ




**ప్రజాపక్షం/ములుగు:**సర్దార్ వల్లభాయ్ పటేల 150వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ జెండా ఊపి ప్రారంభించారు. అట్టి 2కె రన్‌లో విద్యార్థులు, యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా ఎస్‌పి కూడా పాల్గొన్నారు. ఇట్టి 2కె రన్ కార్యక్రమం జీవంతరావుపల్లి క్రాస్ నుండి మొదలై బండారుపల్లి క్రాస్ రోడ్డు మీదుగా కోర్టు కాంప్లెక్స్ వరకు వెళ్ళి తిరిగి బండారుపల్లి క్రాస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ములుగు సిఐ సురేష్, ములుగు ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వరరావు, వెంకటాపూర్ ఎస్‌హెచ్ఓ రాజు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** చల్వాయి తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్‌లో రాష్ట్ర ఏక్తా దివాస్ జాతీయ ఐక్యత దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెటాలియన్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం ఇవ్వడం జరిగింది అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని స్మరించుకొని దేశాన్ని ఐక్యతగా ఉంచుటకు సర్దార్ వల్లభాయ్ చేసినటువంటి కృషిని గుర్తు చేసుకున్నారు అనంతరం బెటాలియన్ సిబ్బంది చేత జాతీయ సమైకృత ప్రతిజ్ఞ చేయించారు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో వ్యాసరచన పోటీల్లో బహుమతులు సాధించినటువంటి తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి విద్యార్డులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి సీతారాం అడిషనల్ కమాండెంట్ అనిల్ కుమార్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్ సాయిబాబువేంకటేశ్వర్లు ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశాన్ని ప్రగతి పథంలో నడిపించింది ఇందిరాగాంధీ

**ప్రజాపక్షం/ కమలాపూర్:**మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విప్లవత్మాకమైన సంస్కరణలతో ప్రగతి పథంలో నడిపించిన మహోన్నతమైన వ్యక్తి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మండలంలోని కన్నూరు గ్రామంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి సేవాదళ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నినాదంతో పేదరిక నిర్మూలన ధ్యేయంగా పోరాడిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్‌లకు ఘన నివాళి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని, పేద బడుగు బల హీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేశారని అన్నారు. ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారని, నాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బల హీ న వర్గాల అభ్యున్నతికో సమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ, వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి నర్సంపేట డిపోలో విజిలెన్స్ వారోత్సవాలు

### ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు విజిలెన్స్ వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకోని ఉద్యోగులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ మాట్లాడుతూ అవకతవకలు జరగకుండా ఆర్టీసి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఆర్టీసీలో తొలిసారిగా విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, గ్యారేజ్ సిబ్బంది, డిపో సూపరవైజర్ లు, సెక్యూరిటీ విభాగం గోవర్ధన్, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిడిఒపై విచారణ చేపట్టిన డిపిఒ



**ప్రజాపక్షం/రాయపర్తి:** ఎంపీడీఓ కిషన్‌నాయక్‌పై అదే కార్యాలయంలో టైపిస్ట్ పనిచేస్తున్న స్వప్న తనను మానసికంగా వేధిస్తూ తన నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేశారంటూ ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. దీంతో కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు శుక్రవారం విచారణ అధికారి జిల్లా పంచాయతీ అధికారి కల్పన శుక్రవారం కార్యాలయ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులను విడి విడిగా విచారించారు. కల్పన మాట్లాడుతూ.. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిల్లా

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన హలావత్ రమేశ్ అనారోగ్యంతో మృతిచెందగా మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి శుక్రవారం రమేశ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ హలావత్ సోమా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భద్రునాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

### బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** ఇటీవల భారీ తుఫాన్‌తో లక్షలాది ఎకరాలలో పంటల నష్టం జరిగి రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని వారిని ఆదుకునేందుకు ఎకరానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, తడిసిన ధాన్యాన్ని మొత్తంగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కనీవినీ ఎరుగని రీతిలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో ఇండ్లు నేలమట్టమయ్యాయని, సర్వస్వం కోల్పోయిన పేదల బ్రతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు దెబ్బతిన్నాయని వివిధ డిపార్ట్మెంట్లకు వేలాది కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. వరదలలో చిక్కుకొని ప్రమాదవశాత్తు ఎందరో తమ ప్రాణాలు కోల్పోయారని, ఆవులు, గేదెలు, ఎడ్లు మొదలైన పశువులు, మేకలు, గొర్రెలు అనేకం చనిపోయాయని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తుఫాన్ భారీ వర్షాలు వరదల వలన జరిగిన అన్ని రకాల నష్టాల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి నష్ట పోయిన, ఇబ్బందుల పాలైన వారిని అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని, తాత్కాలిక సహాయంగా రూ.20 వేలు, 50 కిలోల బియ్యం, బెడ్ షీట్స్ , చెద్దర్లు, బట్టలు ఇవ్వాలని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25లక్షలు ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, పశువులు గొర్రెలు చనిపోయిన కుటుంబాలకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు.

## తుఫానుతో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

### ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట నుంచి మాదన్నపేటకు వెళ్లే రహదారిని పునర్నిర్మానం చేసి, మాదన్నపేట వాగు పై శాశ్వత వంతెనని నిర్మించి, తుఫానుతో నష్టపోయిన బాధిత ప్రజలను తక్షణమే ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటి సభ్యురాలు వంగాల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు లో గుంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన ప్రధానదారిపై రాస్తారోకో, నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం రోడ్ల నిర్మాణానికి, అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ప్రచార ఆర్భాట చేస్తున్న ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతుందన్నారు. నర్సంపేట నుంచి మాదన్నపేటకు వెళ్లే ప్రధాన రహదారి నిర్వీర్యమై ప్రయాణికులకు ఇబ్బందిగా మారి దర్శనమిస్తున్నదని, అలాంటి దారిని రోడ్డు వెడల్పు పేరుతో ప్రస్తుతం ఉన్న దారిని చెడగొట్టి రోడ్డు వేస్తామని తారు తీసివేసి అనేక నెలలు గడుస్తున్నా నేటికీ పునర్నిర్మాణం చేయకపోవడం, వివిధ గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, పార్టీ పట్టణ నాయకులు గజవెల్లి జగపతి, జన్ను అనిల్ , గణిపాక బాబు, పద్మ, విజయ, అరుణ, కోమల, అజయ్, రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు మేకల లక్ష్మ ణ్, ఉపాధ్యక్షులు తనుగుల అంజి, కార్యదర్శి ఆరేల్లి శివ, రమేష్, ప్రభాకర్‌అఫ్జల్,జంపయ్యతదితరులుపాల్గొన్నారు.

## మహేశ్వరం దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో గత 5 రోజుల క్రితం జరిగిన దొంగతనంను నర్సంపేట పోలీసులు చేదించినట్లు టౌన్ సిఐ రఘుపతిరెడ్డి తెలిపారు. సిఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట లోని కుమ్మరికుంట, ద్వారకపేట రోడ్ లో నివాసం ఉంటున్న 14 సంవత్సరాలు, 12 సంవత్సరాల వయసు గల ఇద్దరు బాలురు చదువు పై ఆసక్తి చూపక ఇంటి వద్ద ఉంటూ వారి చిన్న చిన్న అవసరాలకు డబ్బులు అవసరం ఏర్పడి దొంగతనాలకు అలవాటు పడ్డారన్నారు. సిసి కెమెరా ల సహాయంతో ఈ బాలురను పట్టుకోవడం జరిగిందని. ఇందులో 14 సం, ల బాలుడు ఇంతకు ముందు గవర్నమెంట్ హాస్పిటల్ లో మొబైల్ దొంగతనం, అంగడి రోడ్ లో ఒక ఇంట్లో దొంగతనం చేశాడని, వీరి వద్ద నుండి 2 తులల బంగారం, రూ.4000నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లల పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, వారి ఆలోచన సరళిని అంచనా వేసి చెడు మార్గంలో వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్కరు సిసి కెమెరా లు మార్చుకోవాలని, సిసికెమెరాల వల్ల నేరాలు నియంత్రించబడతాయని సూచించారు.

## గూడూరులో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈకార్యక్రమంలో మండల జిల్లా నాయకులు చిట్టె వెంకన్న వాంకుడోత్ కోమ్మాలునాయక్ మాదాసు రమేష్ బోల్లికొండ మధు రసమల్ల యాకయ్య రసూల్ ముత్యం లక్ష్మీ నారాయణ పూజారి శంకర్ సూర గంగయ్య సమ్మెట శ్రీను భీమగాని శ్రీనువాస్ పేరాల సురేందర్ సునీల్ వల్లెపు నాగరాజు రాయులు కృష్ణ చాంద్ షాష కత్తి అశోక్ బత్తుల వెంకపన్న తదితరులు పాల్గోన్నారు.

## దేశ నిర్మాణానికీ మొక్కలు నాటుదాం

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నెక్కొండ ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో ఎంపీడీఓ లావణ్య పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి తమ జీవితాలను అర్పించిన ఇద్దరు మహా నేతలైన ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లను స్మరించుకుంటూ చెట్లను నాటం ద్వారా మన సమాజానికి, పర్యావరణానికి సేవ చేయాలన్నారు. ప్రతీ కుటుంబం కనీసం ఒక్క మొక్క నాటి దానిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంటు జక్కుల ఐలయ్య, జూనియర్ అసిస్టెంటు అనురాధ, ఈజీఎస్ ఏపీఓ జాకబ్, టైపిస్ట్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, చరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరమ్మ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళా ఇందిరాగాంధీ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఎవరికి తలవంచని ధీరవనిత ఇందిరాగాంధీ అని, అందుకే యావత్ భారతవని ఉక్కు మహిళగా పిలుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**నెక్కొండ:** మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నెక్కొండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్‌లు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సా యికృష్ణ, మండల కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఆవుల శ్రీనివాస్, పొలిశెట్టి భాను, ఏజీపీ బండి శివకుమార్, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేశ్ యాదవ్, సింగం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సరోజిని సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ ప్రారంభించిన రామచంద్రం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్‌లోని శివ హాస్పటల్ సమీపంలో కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ రాధా లోకేష్ ఏర్పాటు చేసిన సరోజిని సెంటర్ ఫర్ కౌన్సిలింగ్ సెంటర్‌ను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రామచంద్రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చే యడం అభినందనీయమన్నా. మనిషి ఒత్తిడికి గురికాకుండా సరైన విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం వలన ఎంతో ప్రశాంతత కలుగుతుందని అన్నారు. మానసికంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. క్షణికావేశంలో ఎవరైనా ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా తగిన విధంగా కౌన్సిలింగ్ తీసుకుంటే ఏ సమస్యలు ఉండవని కేయూ రిజిస్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా లోకేష్‌ను అభినందించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వైద్యులు కేఎస్ఎస్ వరలక్ష్మి శివకుమార్, బచ్చు రాధాకృష్ణ, వేణుమాధవ్, నరేంద్రరావు, బుజేందర్రెడ్డి, రామ్‌చందర్‌తో పాటు ఆస్టో గురు సుమన్ శర్మ, గోల్డెన్ ఓక్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ గంట రవికుమార్, స్థానిక కార్పొరేటర్ తేజస్వీని శిరీష్, తదితరులు పాల్గొన్నారు.